సూర్య
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
గురువారం 23 నవంబర్ 2023
పేజీలు 8

# వర్షాలకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

**- లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలి**

**- రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి**



నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) : రాబోయే రోజుల్లో భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా యంత్రాంగాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ %ద% ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి ఆదేశించారు. బుధవారం నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వర్షాల నేపథ్యంలో ముఖ్య శాఖల అధికారులతో మంత్రి కాకాణి సమీక్షా సమావేశం నిర్వహించారు.

2

# ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగనన్నది - ఎంపి ఆదాల

- గుడిపల్లిపాడు గ్రామంతో విడదీయరాని బంధం -ఎంపి ఆదాల
- రూ.55లక్షలతో 2వ డివిజన్ లో అభివృద్ధి నిర్మాణ పనులకు ఎంపి ఆదాల శంకుస్థాపన
- 2వ డివిజన్ అభివృద్ధికి మరో రూ.1.50 కోట్లు నిధులు మంజూరు- ఎంపీ ఆదాల
- జనసంద్రంగా మారిన గుడిపల్లిపాడు - ఎంపీ అదాలకు ఘన స్వాగతం పలికిన స్థానికులు



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....** నెల్లూరు రూరల్ని యోజకవర్గంలోని 2వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ లో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు బుధవారం నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డిశంకుస్థాపన చేశారు. డివిజన్ లోని గుడిపల్లిపాడు గ్రామంలోని సాయిబాబాగుడి సమీపంలో అభివృద్ధి నిర్మాణ పనులకు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గుడిపల్లిపాడు గ్రామంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. తాను చిన్నప్పుడు ఇక్కడే ఒక స్కూల్లో చదువుకునేవారమని తనతో కూడా చదువుకున్న తన మిత్రులు చాలామంది ఇప్పటికి ఇక్కడ ఉన్నారని ఆ విషయాలను తలుచుకుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. తాను ఎమ్మెల్యేగా, ఇంచార్జీగా ఉన్న సమయాల్లో ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను అందించిన ఘనత భారతదేశంలో ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మాత్రమే ఉందన్నారు. గతంలో అనేక కార్యక్రమాల కోసం ఎంపీడీవో, తహ సిల్దారు కార్యాలయాల చుట్టూ తిరిగే ప్రజలకు వారి వారి గ్రామాల్లోనే గ్రామ

మిగతా 2లో

# శ్రీసిటీని వరించిన 'ఇండియాస్ మోస్ట్ ఇన్నోవేటివ్ సస్టైనబిలిటీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు

**- తమ నిబద్ధతకు తగిన గుర్తింపు అన్న శ్రీసిటీ ఎండీ**



**తడ మేజర్ న్యూస్ :** దేశంలోని ప్రముఖ వ్యాపార ప్రచురణ సంస్థ మరియు వ్యాపార రంగంలో లోతైన విశ్లేషణకు ప్రసిద్ధి చెందిన బిజినెస్ వరల్డ్ నిర్వహించిన సస్టైనబుల్ వరల్డ్ కాన్క్లేవ్ అవార్డ్స్ 5వ ఎడిషన్లో 'ఇండియాస్ మోస్ట్ ఇన్నోవేటివ్ సస్టైనబిలిటీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్' అవార్డును శ్రీసిటీ సొంతం చేసుకుంది. మంగళవారం సాయంత్రం ముంబైలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో బిజినెస్ వరల్డ్ చైర్మన్ ఎడిటర్-ఇన్-చీఫ్ డాక్టర్ అనురాగ్ బాత్రా నుండి శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ అవార్డును అందుకున్నారు. సుస్థిరత ప్రమాణాలను గుర్తించే ప్రతిష్టాత్మక వేదికైన సస్టైనబుల్ వరల్డ్ కాంక్లేవ్ అవార్డ్స్, శ్రీసిటీ చేపడుతున్న స్థిరమైన పట్టణీకరణ అభివృద్ధి చర్యలను గుర్తించింది. ఈ రంగంలో నిపుణులు, పరిశ్రమ లీడర్లతో కూడిన అత్యున్నత న్యాయనిర్ణేతలచే కఠినమైన మూల్యాంకన ప్రక్రియ ద్వారా

మిగతా 2లో

# కులగణన ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయండి

**- కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్..**



2లో

# వర్షాలకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

ఈ సందర్భంగా మంత్రి కాకాణి అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో గత అనుభవాల దృష్ట్యా ఈ సీజన్లో అసాధారణ వర్షపాతం నమోదవుతుందని, అందువల్ల ప్రస్తుత సాధారణ వర్షాలను తేలిగ్గా తీసుకోకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ నెల 24,25 తేదీల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో సంబంధిత అధికారులు ఎటువంటి అలసత్వానికి తావు లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ప్రధానంగా బలహీనంగా ఉన్న చెరువు కట్టలు, కాలువ కట్టల విషయంలో శ్రద్ధ వహించాలన్నారు. బలహీనంగా ఉన్న కల్వర్ట్ ల వద్ద తగిన బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులును ఆదేశించారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన వసతులతో కూడిన పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలన్నారు. కొన్ని సందర్భాల్లో ఆకస్మికంగా భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున, అటువంటి పరిస్థితుల్లో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఆస్తినష్టం, ప్రాణనష్టం సంభవించకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలకు అండగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, ఏ ఎస్ పి హిమవతి, డిఆర్ఓ లవన్న, వ్యవసాయ శాఖ జెడి సత్యవతి, అడిషనల్ డి యం హెచ్ ఓ ఖాదర్ వలి, నెల్లూరు కావలి ఆర్డీవోలు మలోల, శీనా నాయక్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కులగణన ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయండి

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన ప్రక్రియను నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సచివాలయాల కార్యదర్శులను కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. కులగణన, ఓటరు ముసాయిదా జాబితా, ఆడుదాం ఆంధ్రా ఇతర అంశాలపై సమీక్షా సమావేశాన్ని స్థానిక కస్తూర్బా కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 27 వ తేదీ నుంచి కులగణన కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని తెలిపారు. సమాచార సేకరణను అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రమాణాలతో, సమాచారం ఇతరులు తెలుసుకోలేనట్టి పటిష్టమైన విధానాల్లో చేపట్టనున్నామని తెలిపారు. కులగణన సర్వేలో ప్రజలు తెలిపిన కుల సమాచారాన్ని ఎలాంటి ఆధార పత్రాల ధ్రువీకరణ లేకుండానే నమోదు చేసుకోవాలని కమిషనర్ కార్యదర్శులకు సూచించారు. కొన్ని కులాలకు మన రాష్ట్రంలో గుర్తింపు లేనందున అలాంటి వారి వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని సూచించారు. సమాజంలోని అన్ని వర్గాలను సర్వేలో మమేకం చేసి సమగ్రమైన సర్వే వివరాలను సేకరించాలని కమిషనర్ సూచించారు. డిసెంబరు 3 వ తేదీ వరకు అన్ని వర్గాల ప్రజలనుంచి కులగణన వివరాలను సేకరించి సమగ్రమైన సమాచారాన్ని అందించాలని కమిషనర్ సూచించారు. ఓటరు జాబితా రూపకల్పనకు అవసరమైన తుది ఓటరు ముసాయిదాలో మార్పు చేర్పులకు అవసరమైన అన్ని ఫారంలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులందరికీ ఓటర్లుగా అవకాశం కల్పించాలని కమిషనర్ సూచించారు. పెండింగు దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారించి అర్హులకు ఓటరు జాబితాలో స్థానం కల్పించాలని సూచించారు.ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించి, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా సచివాలయాల పరిధిలో ప్రచారం కల్పించాలని కమిషనర్ సూచించారు. క్రీడల నిర్వహణలో సచివాలయాల కార్యదర్శులు ప్రత్యక్షంగా పాల్గొని, పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా రెవెన్యూ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పెండింగు బకాయిలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టి.పి.ఆర్.ఓ ప్రసాద్, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి.

### -ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని. ఉమ్మడి నెల్లూరు జిల్లా శాసన మండలి సభ్యులు మేరిగ మురళీధర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం మున్సిపల్ కార్యాలయం పక్కనున్న 8.వ సచివాలయాల సంబంధించి వార్డు కన్వీనర్లు బట్ట గోపి యాదవ్. శివ చైతన్య.. జమ్మల వాసు.జమ్మలసుకన్య .ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు .వాలంటీర్లు. కార్యకర్తలు .వైఎస్ఆర్ సీపీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావాలన్నారు.గూడూరుపట్టణంలోని 8 .వ సచివాలయంలో ఏపీ వై నీడ్ జగన్ అనే కార్యక్రమా కార్యక్రమంలోఆయనపాల్గొన్నారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చడం జరిగిందన్నారు. .పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నేరుగా సంక్షేమ పథకాలు అందించాలన్న దృఢ సంకల్పంతో జగనన్న రాష్ట్రంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పించి. గ్రామాల్లో సచివాలయాలు,వాలంటీర్ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించే బాధ్యతను చేపట్టడం జరిగిందన్నారు. .ప్రజల సంక్షేమాన్ని కోరుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుస్తున్న ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. అభివృద్ధి పాలనను ప్రజలకు చేరువ చేయాలన్న ఉద్దేశంతో గ్రామ సచివాలయం,వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి పారదర్శక పాలనను అందిస్తున్నారన్నారని అన్నారు.2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి



నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందన్నారు డ్వాక్రా రుణాలను పూర్తిగా మాఫీ చేస్తానని చెప్పి చేయకుండా మోసం చేసిందని చివర్లో పసుపు కుంకుమ కింద డబ్బులు పంచి జనాల మోసం చేయాలనుకుందని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 2019 వరకు ఉన్న డ్వాక్రా రుణాల మొత్తాన్ని దశలు వారీగా మాఫీ చేస్తూ వస్తున్నారని చెప్పారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న వ్యక్తి జగన్ ఒక్కరేనన్నారు. అర్హులైన పేదలందరికీ కార్పొరేట్ విద్య, వైద్యం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. కార్యక్రమానికి ముందుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డునుఆవిష్కరించారు. అదేవిధంగా కార్యక్రమానంతరం మైధిలి ఆసుపత్రి ప్రక్కన పార్టీ జెండా ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ వైసిపి అధ్యక్షులు బోమిడి శ్రీనివాసులు , గూడూరు పట్టణ జే సి ఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, వైయస్సార్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు బత్తిన విజయ్ కుమార్. కాంద్ర నారాయణ రెడ్డి,వైసీపీ నాయకులు బట్ట గోపి యాదవ్, వాకాటి శ్రీధర్ రెడ్డి, అజీజ్ భాయ్. అల్తాఫ్ బాయ్ అన్న మురళి. ప్రమోదు .పూర్ణ. సోషల్ మీడియా కన్వీనర్ వినోద్. హేమ చందు .జయరామయ్య. శ్రీనివాసులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

### క్రీడలు మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయి.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుఢ్యానికి ఎంతో దోహదపడతాయని.ని జీవితంలో ఉపయోగపడే ఎన్నో విషయాలు నేర్పుతాయని విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ సుందరవల్లి తెలిపారు. గూడూరు పట్టణంలో ఇంటర్ కాలేజీ గేట్ మెన్ క్రీడా టోర్నమెంట్ పోటీలను వైస్ ఛాన్సర్ ప్రారంభించారు. గూడూరు పట్టణంలోని %ాఖ=% ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇంటర్ కాలేజీ గేట్ మెన్స్ క్రీడా పోటీలను రెండు రోజులపాటు నిర్వహించనున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ సుందరవల్లి పోటీలను ప్రారంభించారుఅనంతరం వైస్ ఛాన్సర్ ను అధ్యాపకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలోయూనివర్సిటీ రిజిస్టర్ రామచంద్రారెడ్డి,ఎస్ కే ఆర్ కాలశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ,పిడి నారాయణరాజు,అధ్యాపకులు మల్యాద్రి, వెంకటేశ్వర్లు పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు .

## ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు అందించిన ఘనత సీఎం జగనన్నది - ఎంపి ఆదాల



సచివాలయాలను ఏర్పాటు చేసి వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను గడప వద్దకే చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. పేద మధ్య తరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధికి మరింత తోడ్పాటును ప్రభుత్వం అందించింది అన్నారు. విద్య వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి కార్పొరేట్ విద్యకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్నాయని, పేద పిల్లలకు నాణ్యమైన విద్యా సామాగ్రిని ఉచితంగా అందిస్తూ మంచి విద్యను అందిస్తున్నటువంటి అంశాలను ప్రజలు గుర్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అండగా తనకు మద్దతుగా ప్రజలు నిలవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇప్పటివరకు రెండవ డివిజన్లో ఒక కోటి 60 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడం జరిగిందని, ప్రస్తుతం 55 లక్షల రూపాయలతో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, రానున్న రోజుల్లో డివిజన్ అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని మరో రూ. 1.50 కోట్లు మంజూరు చేస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి నెంబర్ వన్ స్థానంలో ఉంచడమే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఎంపీ, రూరల్ ఇంచార్జీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి 2వ డివిజన్ ప్రజలు, నాయకులు కార్యకర్తలు, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరి స్రవంతి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఒకటవ, రెండవ డివిజన్ కార్పొరేటర్లు రామ మోహన్ యాదవ్, జాన నాగరాజు గౌడ్, సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, లక్ష్మి నారాయణ రెడ్డి మరియు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీసిటీని వరించిన 'ఇండియాస్ మోస్ట్ ఇన్నోవేటివ్ సస్టైనబిలిటీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు

ఈ అవార్డుకు విజేతలను ఎంపిక చేశారు. ఈ అవార్డు పట్ల శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో సంతోషం వ్యక్తం చేశారు. పర్యావరణం, సమాజాన్ని ప్రభావితం చేసే వినూత్న స్థిరత్వ చర్యలను అమలు చేయడంలో శ్రీసిటీ నిబద్ధతను ఈ ప్రతిష్టాత్మక అవార్డు పునరుద్ఘాటిస్తుందన్నారు. తమ విజయంలో శ్రీసిటీ వాటాదారులు, వ్యాపారులు, స్థానిక ప్రజలు అందరి సహకారం, చురుకైన భాగస్వామ్యం ఉందన్నారు. స్థిరమైన పట్టణాభివృద్ధి లక్ష్యాలను మరింత ముందుకు తీసుకురావడానికి శ్రీసిటీ నిరంతర కృషి కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ నిబంధనలకు కట్టుబడి ఉండటమే కాకుండా, సాంప్రదాయ పద్ధతులకు అతీతంగా వినూత్న స్థిరత్వ చర్యలను అనుసరించడం ద్వారా శ్రీసిటీ తనకంటూ ప్రత్యేకతను చాటుకుంది. పారిశ్రామిక నగరం యొక్క స్థిరమైన పట్టణ అభివృద్ధి ప్రమాణాలు దీని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

ప్రభావశీల కార్యక్రమాలను అమలు చేయడంలో శ్రీసిటీ సాధించిన విజయానికి ఈ అవార్డు కొలబద్దగా నిలుస్తుంది. హరిత కార్యక్రమాల నుండి వ్యర్థాల నిర్వహణ వరకు, శ్రీసిటీ చేపడుతున్న చర్యలు, గుర్తింపుతో పాటు సంస్థ అంకితభావాన్ని తెలియచేస్తాయి.

## బ్యూటీషియన్ కోర్స్ పత్రాలు పంపిణీ



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్** సునీత సేవా సంస్థ ఆద్వర్యంలో బ్యూటీషియన్ కోర్స్ పూర్తి చేసుకున్న శిక్షణార్ధులకు డాక్టర్ హారిక దృవీకరణ పత్రాలు అందచేశారు. బుధవారం ఉదయం సునీత సేవాసంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ హారిక మాట్లాడుతూ మహిళలకు ఆర్ధిక స్వావలంభన కోసం సునీత సేవా సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. శిక్షణ పొందిన యువతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు సారంగం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సులక్ష్మి, శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### - సిఐటియు డిమాండ్





**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పట్టణంలో ర్యాలీ నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందచేశారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ రాష్ట్ర కమిటి సభ్యులు బి.గోపినాద్ ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి వివేకానంద రోడ్, ముత్యాల పేట, మీదుగా టవర్ క్లాక్ సెంటర్ కు, చేరుకొని ఆర్డిఓ ప్రాంగణంలో "వంట - వార్పు" కార్యక్రమానికి గూడూరు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మరియు వెంకటగిరి మున్సిపల్ పారిశుద్య కార్మికులు ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం గూడూరు ఆర్డీవో ఏవోకి గూడూరు, వెంకటగిరి, మున్సిపల్ సంఘ నాయకులు సిఐటియు నాయకులు కలిపి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు సిపిఎం సెంటర్ శాఖ కార్యదర్శి జోగి. శివకుమార్, ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటి సభ్యులు బి గోపీనాథ్, గూడూరు సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య, కార్యదర్శి యస్ సురేష్, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, పామ%శీ%జి మణి, జిల్లా కమిటి సభ్యులు బి.పెంచల ప్రసాద్ (పి.పి),బి.మురళి, టి.రాఘవయ్య, వెంకటగిరి సి.ఐ.టి.యు జిల్లా సభ్యులు వి. చెంగయ్య, ప్రసాద్, సుబ్బయ్య, బి.చంద్రయ్య, పట్టణ అధ్యక్షులు బి.రమేష్, కార్యదర్శి దారా. కోటేశ్వరరావు, శ్రామిక మహిళా సంఘం అధ్యక్షురాలు బి. ప్రభావతి, కార్యదర్శి,యం. సంపూర్ణమ్మ, నారాయణమ్మ సుబ్బమ్మ, వీరికి మద్దతుగా సంఘీభావం తెలిపేందుకు ఎల్.ఐ.సి, పోస్టల్, ఆటో, భవనం, కెవిపిఎస్,వి.ఆర్.ఏ, ఆశ, సంఘాల నాయకులు నాయకురాల్లు మున్సిపల్ కార్మికులు చేపట్టిన శిబిరం వద్దకు వచ్చి వారికి సంఘీభావం తెలియజేయడం జరిగింది.

# 288 ఎకరాలకు వ్యవసాయ భూమి మంజూరు పత్రాలు.

### హర్షం వ్యక్తం చేసిన రైతాంగం.

### సర్వ హక్కులు కల్పించామన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి.



**ముత్తుకూరు నవంబర్ 22( మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అసైన్డ్ భూములకు డీకేటి పట్టాలు ఇచ్చే ప్రక్రియలో బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి లబ్ధిదారులకు వ్యవసాయ భూమి మంజూరు పత్రాలు పంపిణీ చేయడం జరిగింది. మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పాల్గొని సుమారు 288 ఎకరాలకు సంబంధించి 377 మంది లబ్ధిదారులకు ఈ వ్యవసాయ భూమి మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.%శ్రీ% రాష్ట్ర ప్రభుత్వం ఫిషరీస్ యూనివర్సిటీ ఆడిటోరియం నందు జరిగిన కార్యక్రమంలో నాలుగు గ్రామాల రైతులు ఈ పట్టాలను మంత్రి చేతుల మీదగా చేసుకున్నారు. మండల వైకాపా అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి , ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు, నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర మంత్రి కాకాణి మాట్లాడారు. సర్వేపల్లి నియోజకవర్గంలో సుమారు 5023 ఎకరాలకు వ్యవసాయ భూమి మంజూరు పత్రాలు ఇచ్చామన్నారు. అయితే ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శ చేస్తున్నారని మంత్రి విమర్శించారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గం లోని పెద్ద ఎత్తున పట్టాలు ఎలా ఇస్తారని జిల్లా కలెక్టర్ దగ్గర నుంచి మండల స్థాయి అధికారుల వరకు ఆయన ప్రశ్నిస్తున్నారని ఇదేమి పద్ధతి అంటూ మంత్రి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చెంగారెడ్డి , రవికుమార్ రెడ్డి, విశ్వమోహన్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసి అభివృద్ధికి కృషి చేయండి- ఎండి ద్వారక తిరుమలరావు



**గూడూరు, మేజర్‌న్యూస్** ఆర్టీసి ప్రయోజనాల కాపాడేందుకు ఉద్యోగులు కృషి చేయాలని ఎండి ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు. బుధవారం ఉదయం గూడూరు ఆర్టీసి డిపోను సందర్శించిన ఆయన అధికారులు, సిబ్బంతితో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతోపాటు సత్సంబంధాలు కలిగి ఉన్నపుడే ఆదరణ ఉంటుందన్నారు. ఆర్టీసిలో అంతర్గత సామర్థ్యం పెంపొందించు కోవాలన్నారు. బస్సుల సామర్థ్య పరీక్షలు ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ప్రమాదులు లేని సంస్థగా పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లకు సర్వీసులు పునరుద్దరించాలని పలువురు విజ్ఞప్తి చేయగా ప్రస్తుతం ఇతర రవాణ సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో తగ్గించాల్సి వచ్చిందని అవసరమైతే తప్పకుండా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అదే విధంగా తిరుమలకు బస్సు సర్వీసులు రైల్వేస్టేషన్ నుంచి నడపాలని ఉత్తరాది రాష్ట్రాలనుంచి వచ్చే రైలు ప్రయాణికులకు సౌకర్యం ఆర్టీసి రాబడి ఉంటుందని తెలపగా పరిశీలించాల్సి అధికారులకు ఆయన సూచించారు. ఆర్టీసి కార్మిక సంఘాలు గ్రామీణ ప్రాంత సర్వీసులు కరోన తర్వాత పునరుద్ధరించాలేదని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరగా తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీసి ఎండిని పలువురు ఘనంగా సత్కరించారు. గూడూరు డిఎస్‌పి సూర్యనారాయణరెడ్డి, రూరల్ సిఐ దశరధరామారావు, పట్టణ సిఐ హాజరత్‌బాబు, డివిజన్‌లోని పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది కల్సి సత్కరించారు. ఆయన వెంట తిరుపతి ఆర్ఎం, సిటిఎం, గూడూరు డిపో మేనేజర్ ఇతర ఆర్టీసి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏ.యస్. పేట శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు బుధవారం నాటితో ముగిశాయి ఈ ముగింపు సమావేశాన్ని ఏఎస్ పేటలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించారు పాఠశాల ప్రిన్సిపాల్ పి. శ్రీలక్ష్మమ్మ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పుస్తకపఠనం మంచి అలవాటని చిన్ననాటి నుండి నీతికథలు,భక్తి కథలు చదవడం ద్వారా ఊహాశక్తి,విషయ పరిజ్ఞానంతో పాటు నైతిక విలువలు పెంపొందుతాయని తెలియచేసారు. అలాగే లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరాజు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వ పోటీల లో విజేతలైన విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, పెద్ద బాలశిక్ష లాంటి పుస్తకాలను బహుమతులుగా అందచేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, ఉపాధ్యాయినులు నాణేల సేకరణకర్త ఎండి వాయిజ్ పాల్గొన్నారు

**CHANGE OF NAME**

I, REKHA DEVI W/o MUKESH KUMAR JAIN(Old Name) bearing Passport No. J3443332 resident of D.No. 16-1-570-2, Prince Paradise, 2 nd Floor, Thipparajuvari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **REKHA JAIN W/o MUKESH KUMAR JAIN** (New Name)

**CHANGE OF NAME**

We, REKHA JAIN W/o MUKESH KUMAR JAIN Residing at D.No. 16-1-570-2, Prince Paradise,2 nd Floor, Thipparajuvari Street,Nellore, SPSR Nellore Dt.(AP) Parents of AMRUTH S/o MUKESH JAIN (Old Name) Bearing Passport No. J5068161 do hereby change our sons name as **AMRITH JAIN** S/o MUKESH KUMAR JAIN (New Name)

**CHANGE OF NAME**

I, MUKESH JAIN S/o GANESHMAL (Old Name) resident of D.No. 16-1-570-2,Prince Paradise, 2nd Floor, Thipparajuvari Street, Nellore,SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **MUKESH KUMAR JAIN** S/o GANESHMAL (New Name).

**CHANGE OF NAME**

I, MOKSITHA D/o MUKESH JAIN (Old Name) Bearing Passport No.J5070416 resident of D.No. 16-1-570-2, Prince Paradise, 2 nd Floor, Thipparajuvari Street, Nellore, SPSR Nellore Dt.(A.P) do hereby change my name as **MOKSHITA JAIN** D/o MUKESH KUMAR JAIN (New Name).

## ప్రకృతి వ్యవసాయం ప్రయోజనకరం, లాభదాయకం

### -జిల్లా అధికారులు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయం అన్నివిదాలా ప్రయోజనకరమని, రైతులకు లాభదాయకమని ప్రకృతివ్యవసాయ జిల్లా అధికారులు పేర్కొన్నారు. జిల్లా అధికారుల బృందం బుధవారం ఆత్మకూరు మండలం కరటంపాడులో పర్యటించారు. ఏటిఎం మాడల్‌లో రైతులు నిరంతర ఆదాయం పొందేలా కూరగాయల సాగు గురించి వారు అవగాహన కల్పించడంతోపాటు కొందరు రైతులతో నాటించారు. కొద్దిపాటి నీటివసతితో 20సెంట్ల పొలంలో నాలుగు అడుగుల వెడల్పు, ఒక అడుగులోతు బెడ్లు తయారు చేసి 20రకాల పంటలు, దుంపజాతి అయిన క్యారెట్,బీట్‌రోట్,ముల్లంగి, ఉల్లి, బెండ, గోరుచిక్కుడు, టమోటా, వంగ, మిర్చి, ఆకుకూరలు తీగజాతి బీర,సొర,కాకర, దోస, క్యాబేజి, బంతి, ఆముదం, మొక్కజొన్న, కంది, ఆవాలు తదితర పంటలు సాగుచేసి ఆదాయం పొందవచ్చని జిల్లా అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. జిల్లా ప్రకృతివ్యవసాయ సాంకేతిక సమన్వయకర్త రవిచంద్రప్రసాద్, ఎన్ఎఫ్ఏ చంద్ర లు మాట్లాడుతూ రైతులు ఈవిధానంలో సాగుచేస్తే మంచి ఆదాయం లభిస్తుందన్నారు. అనంతపురం జిల్లా నుండి విచ్చేసిన ఏఎంఎంటిఎస్ సురేంద్రరెడ్డి కరటంపాడులోని చెత్తనుండి సంపదతయారీ కేంద్రం వద్ద ప్రకృతి వ్యసాయసిబ్బంది ద్వారా బీజామృతంతో శుద్ధి చేసిన విత్తనాలను ఏటిఎం మాడల్‌లో వేయించారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానంతో రైతులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లభిస్తాయని, తక్కువ వ్యయంతో ఎక్కువ ఆదాయం వస్తుందని, కూరగాయలు, ఆకుకూరలు తదితరాల సాగుతో నిరంతర ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రకృతివ్యవసాయ స్థానిక సిబ్బంది పుట్టుబోయిన సుబ్బరాయుడు, కాశీవీరనారాయణ, పద్మ, శ్రీనివాసులు, ప్రసాద్, దొరసానమ్మ, ఎల్‌త్రీలు, ఐబిఐ సిఆర్‌పిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తడలో గంజాయి ముఠా గుట్టురట్టు

### 20 కేజీల గంజాయి పట్టివేత ఐదుగురు

### నిందితుల అరెస్ట్

**తడ మేజర్ న్యూస్** తడలో అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ముఠా గుట్టును తడ మండల రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు సంయుక్తంగా గంజాయి ముఠా గుట్టును రట్టు చేశారు. 11 మంది ముఠా సభ్యుల్లో ఐదుగురిని అదుపులోకి తీసుకోగ మరో ఆరుగురు పరారీలో ఉన్నారు. అరెస్టయిన ఐదు మంది ముఠా సభ్యుల నుంచి 20 1/2 కిలోల గంజాయి, తరలించేందుకు వినియో గించిన మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు వీటి విలువ దాదాపు మూడు లక్షల రూపాయలు వుంటుదని వెల్లడించారు. తడ ఎస్సై జేపీ శ్రీనివాసులు రెడ్డి సమాచారం మేరకు తడ మరియు పరిసర ప్రాంతాల కు చెందిన కొంతమంది యువకులు వైజాగ్ నుండి తడకు అక్రమంగా గంజాయి తరలించి చుట్టుపక్కన ఉన్న ప్రాంతాల యువకులకు గంజాయిని విక్రయించే వారిని ఈ క్రమంలో బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం డిప్యూటీ తాసిల్దార్ శరత్ బాబు మరియు స్థానిక పెద్దలు తడ రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయితో నున్న ఐదు మంది యువకులను పట్టుకొని విచారించగా గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించి తడ పోలీసులకు సమాచారం అందించడంతో ఐదుగురు నిందితులను విచారించగా మరో ఆరు మంది నిందితులు పారారైనట్లు తెలిసింది వారిని కూడా త్వరలో అదుపులో తీసుకుంటామని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తడ ఎస్సై తెలిపారు

## జగనన్న మళ్ళీ రావాలి -ప్రజలకు మరిన్ని ప్రయోజనాలు కావాలి- డాక్టర్ "చిల్లూరు"





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌కు మళ్ళీ జగన్మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి రావాలి, ప్రజలకు మరిన్ని ప్రయోజనాలు కావాలి అని జనాలు కోరుకుంటున్నారని ఆత్మకూరు మాజీ జెడ్పిటిసి మెంబర్, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి సచివాలయంలో కమీషనర్ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ అధ్యక్షతన మళ్ళీ జగనే ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకుకావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఈసచివాలయ పరిధిలో ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమఫలాల వివరాల బోర్డులను డాక్టర్ ఆదిశేషయ్య, గోపారం వెంకటరమణమ్మ, కమీషనర్ నాగేశ్వరరావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి తదితరులు ఆవిష్కరించారు. అనంతరం సమీపంలో వారు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. తదుపరి ఈసచివాలయ పరిధిలోని 1,2 వార్డుల్లో పలు ఇళ్ళకు వారు వెళ్ళి సంక్షేమఫలాలు గురించి, వైసిపి పాలనగురించి అడిగి తెలుసుకున్నారు. కొందరి ఇళ్లకెళ్ళి మళ్ళీ జగనే ఎందుకుకావాలి అనే అంశంపై చర్చించి వారి మద్ధతు కోరారు. ఈసందర్భంగా మహిళలు ముక్తకంఠంతో తాము మళ్ళీ జగనన్ననే కోరుకుంటామని, తమ సంపూర్ణమద్ధతు ఉంటుందని పేర్కొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వినూత్న సంక్షేమపథకాల ద్వారా అన్నివర్గాల ప్రజలు లబ్దిపొందారని, ఎంతో ఆనందంగా ఉన్నారని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరంతరం అన్నివర్గాల ప్రజలగురించి యోచించి పాదయాత్రలో గుర్తించిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని వినూత్న సంక్షేమపథకాలు అమలు చేసి ప్రయోజనం కల్పించారన్నారు. నూతనంగా సచివాలయ, వాలెంటరీ వ్యవస్థలను ఏర్పాటుచేయడం, రైతుభరోసాకేంద్రాల ఏర్పాటు, విలేజ్‌హెల్త్‌క్లినిక్‌ల ఏర్పాటు తదితరాలతో ప్రజలకు అన్ని సౌకర్యాలను, ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువచేశారని డాక్టర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి నిరంతరం ప్రజల్లో ఉంటూ సంక్షేమపథకాల అమలును పర్యవేక్షిస్తున్నారని, అటు ప్రభుత్వం ద్వారా, ఇటు ఎంజిఆర్ ఫౌండేషన్, ఆత్మకూరు డెవలప్‌మెంట్‌ఫోరమ్ ద్వారా నియోజకవర్గ అభివృద్ధికి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని డాక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి ప్రసంగిస్తూ వైసిపి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, ప్రజలకు లభించే ప్రయోజనాల దృష్ట్యా అందరూ ఇది సంక్షేమప్రభుత్వం అంటూ సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్, కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, కొప్పోలు రమాదేవి, దగ్గుమాటి శివకోటారెడ్డి, గంధళ్ళ వేణు, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, అంద్రా సుబ్బారెడ్డి,సయ్యద్ జమీర్‌బాషా, కలామ్, రహీమ్, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమం దేశానికే ఆదర్శం





### -అన్నివర్గాల్లో సంతోషం

### -ఎంపిపి "కేతా"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమపథకాలు దేశానికే ఆదర్శవంతమని, రాష్ట్రంలోని అన్నివర్గాల్లో సంతోషం వెల్లివిరుస్తుందని, నూతన వ్యవస్థలు అందరికీ అత్యంత సౌకర్యవంతంగా ఉన్నాయని ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు ఆత్మకూరు మండలం మహిమలూరులోని సచివాలయంలో మళ్ళీ జగనే ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో సర్పంచ్ పి.చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన ఈకార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి అతిధిగా పాల్గొన్నారు. తొలుత పార్టీ నాయకులంతా సచివాయం సమీపంలో వైసిపి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సచివాలయంలో ఆ పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం నుండి అందిన సంక్షేమఫలాల బోర్డులను ఆవిష్కరించారు. ఈవివరాల కిట్‌లను ప్రజలకు పంపిణీ చేశారు. సచివాలయ పరిధిలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. పలువురు మహిళలతో కూడా వారు మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమపథకాల ద్వారా తామంతా ప్రయోజనం పొందామని, ఎంతో సంతోషంగా ఉన్నామని, మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి కావాలని వారంతా నాయకులకు తెలిపారు. ఈసందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం నుండే రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం గురించి, వారి సౌలభ్యం గురించి, ఆర్థికవెసులుబాటు గురించి యోచించారని, దేశంలో మరే రాష్ట్రంలో లేనివిధంగా కొంగ్రొత్తతరహా పథకాలను అమలు చేస్తున్నారని, అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నారని, పార్టీలు,కుల,మతాలకతీతంగా అర్హులకు సంక్షేమఫలాలందిస్తున్నారని, డిబిటి, నాన్‌డిబిటి పథకాలద్వారా ప్రజలకు ప్రయోజనం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలులోకి తెచ్చిన సచివాలయ, వాలెంటరీ వ్యవస్థలు ప్రజలకు పాలన చేరువచేశాయని, వారిముంగటనే ప్రభుత్వ సేవలు లభిస్తున్నాయని కేతా పేర్కొన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి మళ్ళీ అధికారం చేపడితే మరిన్ని ప్రయోజనాలు ప్రజలకు చేకూరగలవని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో అన్ని పథకాలు సక్రమంగా అమలు కావాలని, అన్ని సమస్యలు పరిష్కారం కావాలని స్తానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో, పట్టుదలగా కృషిచేస్తున్నారని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తీవ్రంగా యత్నిస్తున్నారని, బోలెడు ప్రణాళికలు రూపొందించారని ఎంపిపి పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ విక్రమ్‌రెడ్డిని ఎమ్మెల్యేగా అఖండమెజారిటీతో గెలిపించాలని, మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ ఆదరించాలని వేణుగోపాల్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో ఉపమండలాధ్యక్షుడు ఉద్దాల పెంచలరావు, మండల విస్తరణాధికారిణి టి.ఉషారాణి, మండలపరిషత్ కార్యాలయ పాలనాధికారి కె.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి పి.భాస్కరరావు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలెంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే పారదర్శకంగా చేయాలి

### - ఎంపిడివో ఐజాక్‌ప్రవీణ్





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్**: రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కులగణన సర్వే ప్రక్రియను అందరూ సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించాలని, నిబంధనలమేరకు చేయాలని ఆత్మకూరు మండలప్రజాపరిషత్ అధికారి పి.ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. ఆత్మకూరు మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో కులగణన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కులగణన సర్వే నిర్వహించాల్సిన విధానం, ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో నమోదు తదితరాలను ఈ శిక్షణలో అందరూ అవగాహన పెపొందించుకోవాలని, ఆమేరకు సర్వే చేయాలని, పారదర్శకంగా చేయాలని ఆయన కోరారు. ఇటీవల జిల్లా జాయింట్‌కలెక్టర్ రోణంకి కూర్మనాధ్, జెడ్పి సియివో చిరంజీవి,వివిద శాఖల జిల్లా అధికారులు ఆత్మకూరులో సమావేశం నిర్వహించడం, స్థానిక అరుంధతీయసచివాలయ పరిధిలోని 12వవార్డు ప్రాంతంలో సర్వేను పరిశీలించడం, ఒక్కరోజు డివిజన్‌స్తాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం తెల్సిందే. కాగా మండల స్థాయిలో కరటంపాడు, రామస్వామిపల్లి, వెన్నవాడ, చెర్లోయడవల్లి,వాసిలి సచివాలయాల పరిధిలోని సిబ్బంది,వాలెంటీర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సర్వే నిర్వహణా తీరు, యాప్‌లో నమోదు చేసే విధానాలను ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ వివరించారు. నువ్వురుపాడు,మహిమలూరు,మురుగుళ్ళ సచివాలయాల పరిధిలోని సిబ్బందికి ఈ శిక్షణ నిర్వహించారు.అందరూ తమకు కేటాయించిన ప్రాంతాల్లో సర్వే నిర్వహించాలని, వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆయన సూచించారు. సర్వేను నియమావళి మేరకు ఇంటింటికెళ్ళి నిర్వహించాలని, ఖచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని ఆయన సర్వేసిబ్బందికి సూచించారు. ఈనెల27వతేదీనుండి డిసెంబర్ 3వతేదీ వరకు సర్వే చేయాలన్నారు. కుటుంబసభ్యులందించిన వివరాలు నమోదు చేయాలని, కులాల గురించి సందేహాలుంటే తహశిల్దారు లేదా వెల్ఫేర్ ఆఫీసర్లనడిగి నమోదు చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మండల విస్తరణాధికారిణి టి.ఉషారాణి, ఎన్‌ఆర్‌యిజిఎస్ ఏపివో ఎం.శిరీష, వైకెపి ఏపిఎం వెంకమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఉయి నయోమి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరీష్ వివాహ మహొూత్సవము



**రాపూరు మేజర్ న్యూస్:**-మండలం పరిధిలో నే రామదేవి పల్లి గ్రామం నందు బుధవారం ఉదయం నలుగు కార్యక్రమం పెద్దల సమక్షంలో అత్యంత వైభవం గా జరిగింది.రాపూరు కొత్తపేట కు చెందిన సుష్మ కు అలాగే రామదేవి పల్లి గ్రామం కు చెందిన హరీష్ కు వివాహ మహొూత్సవం ను బుధవారం నిర్ణయించడం తో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరు మండలం పెంచలకోన క్షేత్రం నందు తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపంలో శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి సన్నిధిలో వేద మంత్రాల నడుమ శాస్రోక్తంగా వివాహం జరిగింది.ఈ వివాహ మహొూరీత్సవం కు విచ్చేసిన వలువురు దంపతులను ఆశీర్వదించి.వివాహ మహొూత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# నేదురు మల్లి జనార్ధన్ రెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించినఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య





### త్వరతగతిన పనులను పూర్తి చేసి దుకాణ యజమానులకు అందించాలని ఆదేశించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** నాయుడుపేట పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల ముందు ఉన్న నేదురు మల్లి జనార్దన్ రెడ్డి కాంప్లెక్స్ పనులను సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పరిశీలించారు. బుధవారం వైసిపి నాయకులతో కలిసి నూతనంగా నిర్మిస్తున్న 28 షాపులను ఆయన స్వయంగా పరిశీలించారు. గతంలో ఉన్న కాంప్లెక్స్ రూమ్ లుశిథిలావస్థకు చేరుకోవడంతో పూర్తిగా తొలగించి ఎమ్మెల్యే సంజీవయ్య చొరవతో కాంప్లెక్స్ పునఃనిర్మిస్తున్నారు.. ఆ నిర్మాణ పనులను వైసీపీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరిశీలించి త్వరతగతిన పనులను పూర్తి చేసి దుకాణ యజమానులకు అందించాలని కాంట్రాక్టర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ముస్లిం మైనారిటీ వర్క్ బోర్డ్ చైర్మన్ షేక్ సిరాజ్ . మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి. వైసిపి నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. మాజీ ఎంపీసీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి. టిఎంఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ తంబి రెడ్డి మోహన్ రెడ్డి . మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కటకం జయరామయ్య. మున్సిపల్ కౌన్సిలర్ ధారా రవి. సంజీవన్న యువసేన పట్టణ అధ్యక్షుడు పొట్లపూడి రాజేష్. లక్ష్మీనారాయణ రెడ్డి. తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి.

**నెల్లూరు మేజర్ న్యూస్:**విజయవాడలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ కలిసి ప్రైవేట్ స్కూల్స్ రికగ్నిషన్ పెంపుకుసహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి, ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు. కాంట్రాక్ట్ లెక్చరర్లకు సంబంధించిన ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. కేజీబీవీ లలో పనిచేస్తున్న సి అర్.టి లకు మినిమం టైం స్కేల్ వర్తింపు. గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న వారికి 2015 పి ఆర్ సి ప్రకారం జీతాలు పెంపు చేయాలన్నారు.పి ఆర్ సి లకు 23% జీతాల పెంపు గురించి చర్చించారు. సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పిఈటి లకు పార్ట్ టైం హెూదా మార్పు, మినిమం టైమ్ స్కేల్ వర్తింపు చేయమన్నారు. మున్సిపల్ స్కూల్స్ లో మిగిలిన లాంగ్వేజ్ పండిట్స్, పీఈటీలకు స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్స్ కల్పించుట, అలాగే 2015లో టీటీడీలో చేరిన



కాంట్రాక్ట్ టీచర్స్ క్రమబద్దీకరణ చేయుట, పై అంశాలపై సజ్జల రామకృష్ణారెడ్డి తో ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి చర్చించారు.వీలైనంత త్వరగా అన్నిటికీ పరిష్కారం చూపుతామని సజ్జల రామకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు.

# సంక్షేమం ....అభివృద్ధి అంటే ఏమిటో చూపించాం.

### మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో వైకాపా.

**ముత్తుకూరు నవంబర్ 22( మేజర్ న్యూస్)** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు అంటే ఏమిటో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసి చూపించిందని అందుకే మరోసారి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైయస్ జగనే కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని ముసునూరు వారి పాలెం గ్రామ సచివాలయం వద్ద మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు సంయుక్తంగా నిర్వహించారు. ఎంపీడీవో లక్ష్మణ్ రావు, ఎంపీపీ సుగుణ, సర్పంచులు కావలి విజయ్ కుమార్ ,జనార్దన్ రెడ్డి, గ్రామ సచివాలయం కన్వీనర్లు, సచివాలయం అధికారులు హరికృష్ణ, పవన్, గ్రామస్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మా నమ్మకం నువ్వే జగనన్న కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గురించి ఎంపీడీవో మాట్లాడారు.



గృహ సారదులు, గ్రామ వాలంటీర్లు రోజుకు 15 ఇళ్లకు వెళ్లి జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

### రాష్ట్ర ఎల్ డి ఏ చైర్మెన్ గొల్లపల్లి, పోలంరెడ్డి వ్యాక్యలపై ఖండన

**(ఇందుకూరుపేట మండలం సూర్య మేజర్ న్యూస్)** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం పూన్నూరు గ్రామంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పై కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కరోనా కష్టకాలంలో, పెన్నా వరదల సమయంలో పేద ప్రజలకు అండగా నిలబడ్డ ఒకేఒక్క వ్యక్తి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి అని కొనియాడారు. టిడిపి నాయకులు విపత్తు సమయంలో ప్రజలను పలకరించిన పాపాన పోలేదన్నారు. టిడిపి నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని అన్నారు. పెన్నా వరదలలో ఇద్దరు ప్రాణాల చేతిలో పట్టుకొని, అలో లక్ష్మణ అంటుంటే,మత్స్యకారులను పంపి కాపాడింది మా వైఎస్ఆర్సిపి నాయకుడు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి. అప్పుడు తెదేపా నాయకులు ఎక్కడికి పొయ్యారు అని ప్రశ్నించారు. . దేశంలో ప్రతిష్టాత్మకంగా కులగణన చేయడం ఒక్క జగన్మోహన్ రెడ్డికి సాధ్యమైంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బివి రమణయ్య, గొల్లపల్లి అవినాష్, బాల బొమ్మ కరుణాకర్, ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# సోమశిల సీనియర్ ఇంజనీర్ కి మాజీ సోమశిల ప్రాజెక్టు చైర్మన్ విన్నపం.



**కావలి మేజర్ న్యూస్ :** పట్టణంలో మంగళవారం సోమశిల సీనియర్ ఇంజనీర్ కి మాజీ సోమశిల ప్రాజెక్టు చైర్మన్ మధుబాబు నాయుడుఒక విన్నపం చేశారు. నెల్లూరు జిల్లాలో బంగాళాఖాతం లో ఏర్పడిన తుఫాను ప్రభావంతో వర్షాలు పడుతున్నాయి, ఈ వర్షాల వలన కొద్ది రోజులు ప్రాజెక్టు నీరు నిలుపుదల చేసి ఆ నీటిని పొదుపు చేయడం వలన రైతాంగానికి ఎంతో ఉపయోగమని సూచించారు జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు మాత్రమే సోమశిల నీరుని కేటాయింపు చేశారని, మిగిలిన కావలి కాలువ, ఉత్తర కాలువ, కనుపూరు కాలువ, దక్షిణ కాలువలకు నీరు నిల్వ లేనందున నీటిని కేటాయించలేదు, కాబట్టి రాయలసీమ జిల్లాలో పడుతున్న వర్షాలు కారణంగా పై ప్రాంతం నుండి వచ్చే నీటిని పొదుపుతో ఇంకొక 20 టీఎంసీల నీరు వర్షాల ప్రభావం వలన వస్తే అన్ని కాలువలకు నీటిని ఇవ్వవచ్చుని, తద్వారా నెల్లూరు జిల్లా రైతాంగం అందరికీ పంటలు పండి రైతులు సంతోషంగా ఉంటారని వచ్చే నీటిని వృధా కాకుండా వాటిని పొదుపు చేయాలని మాజీ సోమశిల ప్రాజెక్టు చైర్మన్ సీనియర్ ఇంజనీర్ కి విన్నవించారు. గతంలో అనుభవం ఉన్న ఇంజనీర్లు రైతులు, రైతు నాయకుల సూచనలు తీసుకోవాల్సిందని కోరారు.

# రాష్ట్ర ఎల్ డి ఏ చైర్మెన్ గొల్లపల్లి, పోలంరెడ్డి వ్యాక్యలపై ఖండన

**(ఇందుకూరుపేట మండలం సూర్య మేజర్ న్యూస్)** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట మండలం పూన్నూరు గ్రామంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పై కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కరోనా కష్టకాలంలో, పెన్నా వరదల సమయంలో పేద ప్రజలకు అండగా నిలబడ్డ ఒకేఒక్క వ్యక్తి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి అని కొనియాడారు. టిడిపి నాయకులు విపత్తు సమయంలో ప్రజలను పలకరించిన పాపాన పోలేదన్నారు. టిడిపి నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితులు లేరని అన్నారు. పెన్నా వరదలలో ఇద్దరు ప్రాణాల చేతిలో పట్టుకొని, అలో లక్ష్మణ అంటుంటే,మత్స్యకారులను పంపి కాపాడింది మా వైఎస్ఆర్సిపి నాయకుడు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి. అప్పుడు తెదేపా నాయకులు ఎక్కడికి పొయ్యారు అని ప్రశ్నించారు. ఐ ఏ బి మీటింగ్లో తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొని సామరస్యంగా చర్చించాల్సింది పోయి, ధర్నాలు చేయడం పద్ధతి కాదు అని అన్నారు. కరోనా సమయంలో జాగ్రత్తగా ఉండండి అని అందరు నాయకులు సూచన చేసినా, నల్లపరెడ్డి మాత్రం ప్రత్యక్షంగానే సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు



అని అన్నారు. దేశంలో ప్రతిష్టాత్మకంగా కులగణన చేయడం ఒక్క జగన్మోహన్ రెడ్డికి సాధ్యమైంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బివి రమణయ్య, గొల్లపల్లి అవినాష్, బాల బొమ్మ కరుణాకర్, ప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# పగడ్బందీగా కులగణన సర్వే

**కోట మేజర్ న్యూస్** కుల గణన సర్వే పగడ్బందీగా సమర్థవంతంగా చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్ డిఎల్పిఓ వెంకటరమణ సూచించారు. స్థానిక ఎం ఆర్ సి సమావేశ మందిరంలో కుల గణన పై సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కులగణనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ మాట్లాడుతూ కుల గణన చేపట్టేటప్పుడు పొరపాట్లకు తావు లేకుండా అందరి సహకారంతో సర్వే చేయాలన్నారు. ఈనెల 27వ తేదీ నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు వాలంటీర్లతో కలిసి సచివాలయ సిబ్బంది సర్వే చేయాలన్నారు. ప్లానింగ్ డిపార్ట్మెంట్ సర్వే చేపడుతుందని బడ్జెట్ అలాట్మెంట్ చేయడానికి మాత్రమే ఈ కులగణన అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అంజమ్మ ,వాకాడు ఎంపీడీవో గోపీనాథ్ , ఎంపీడీవో మారెళ్ళ భవాని, తహసిల్దార్ పద్మావతి, అగ్రికల్చర్ ఆఫీసర్ నిరంజన్, సిడిపిఓ ముని



కుమారి, ఏపిఎం రత్నయ్య,వివిధ శాఖల అధికారులు ,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## పదిలో నూరు శాతం ఫలితాలు సాధించాలి డీఈవో గంగాభవాని.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** జిల్లా విద్యాశాఖ అధికారిని ఆర్ఎస్ గంగా భవాని బుధవారం మండలంలోని వెంగళరావు నగర్ జిల్లా ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గండిపాలెం మెయిన్ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని జిల్లా ఉన్నత పాఠశాల వెంగళరావునగర్ నందు విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నందు నూటికి నూరు శాతం మంచి ఫలితాలు సాధించాలని ఆ లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాధ్యతగా 10వ తరగతి వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు . తదుపరి గండిపాలెం మెయిన్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్యాలను పరిశీలిస్తూ ప్రతి విద్యార్థి వర్క్ బుక్స్ మరియు నోట్ బుక్స్ తప్పనిసరిగా పూర్తి చేయు విధంగా ఉపాధ్యాయులు బాధ్యతగా చూడాలని కరెక్షన్స్ చేసి తప్పుగా రాసిన చోట సమస్య సందర్భాన్ని విద్యార్థులకు వివరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి , ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమ అభివృద్ధి ప్రధాత సియం జగన్ : పోలంరెడ్డి



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ప్రధాత సియం వై.యస్ జగన్ మోహన్ రెడ్డి అని మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని పెళ్లకూరు సచివాలయం నందు జెసియస్ కన్వినర్ రఘునాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అను కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సియం జగన్ మోహన్ రెడ్డి పెళ్లకూరు సచివాలయం పరిధిలో ఇప్పటి వరుకు ఎంతమంది లబ్దిదారులకు ఎంతెంత లబ్ది చేకూరిందో ప్రజలకు వివరించారు. అదేవిదంగా ఇంకా ఎవరైనా అర్హత కలిగి పథకాలు అందకపోతే స్థానిక సచివాలయంలో ఉన్న సిబ్బందికి తెలియచేయాలన్నారు. ఇలాంటి సంక్షేమం మరింత ప్రజలకు అందాలంటే రానున్న ఎన్నికల్లో మరొమారు జగన్ మొహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, మండల కన్వినర్ ఒబ్బు వెంకటరత్నం,ఎంపిడిఓ సురేష్ బాబు స్థానిక సర్పంచ్ తడగల వాణి,నాయకులు మోహన్ రెడ్డి, సచివాలయం

## ఎంఎల్ఏతోపాటు పలువురు పరామర్శ



**గూడూరు రూరల్, మేజర్న్యూస్** జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నన్నూరు వెంకట రమణయ్య సతీమణి మృతికి ఎంఎల్ఏ వరప్రసాద్రావుతోపాటు పలువురు సంతాపం తెలియచేశారు. బుధవారం తెల్లవారు జామున మృతి చెందింన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వరప్రసాద్ రావు ఫోన్లో వెంకటరమణయ్యను పరామర్శించి ఆయనకు సంతాపం ప్రకటించారు. ఎమ్మెల్యే పిలుపుమేరకు గూడూరు రెండోవ పట్టణం మాలవ్య నగర్ సమీపంలో ఉన్న వెంకట రమణయ్య నివాసానికి చేరుకుని ఆయన సతీమణి గారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన వైసీపీ పార్టీ నాయకులు, జే.సి.ఎస్. కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, మండల నాయకులు రమణయ్య, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## కావేటి చిన్నకోటయ్య మనవరాలు బారసాల కార్యక్రమానికి హాజరైన మాలేపాటి.



**కావలి మేజర్ న్యూస్:** సోమవారం కందుకూరులో జరిగిన బిసి సాధికార సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కావేటి చిన్నకోటయ్య మనవరాలు బారసాల కార్యక్రమానికి కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మరియు కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నాగేశ్వరరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వీరితోపాటు రాష్ట్ర పార్టీ కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, కావలి పట్టణ టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు ,రాష్ట్ర యువత అధికార ప్రతినిధి కుందుర్తి కిరణ్ కుమార్, పట్టణ యువత అధ్యక్షులు కావేటి శివకుమార్, 31 వ వార్డు ఇన్చార్జి మంచాల ప్రసాద్, యూనిట్ ఇంచార్జ జంపనిప్రసాద్, ఆర్టిఎస్ కోఆర్డినేటర్ తుమ్మల హరీష్, తదితరులు ఈ కార్యక్రమంలో ఉన్నారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు ఈనెల 26న పరీక్ష



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం వారు నిర్వహించే మెన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు సంబంధించి ఈనెల 26వ తేదీన ఏపీ స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కృష్ణ శివ శంకరులు తెలిపారు ఈ పరీక్ష ఉదయం 9:30 నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని వారు తెలిపారు అర్హతలు కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్య ఉపాధ్యాయులు అబ్దుల్ సలాం సిహెచ్ మహేంద్ర ఉన్నారు

## ఏఎంసీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )**నెల్లూరు నగరంలోని అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ కార్యాలయంలో ఏఎంసి చైర్మన్ గా పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయన అభిమానులు ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు ఏఎంసీని అభివృద్ధి పథంలో నడిపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## సాగునీరు పొదుపుగా వాడండి

## రైతులకు వ్యవసాయ శాఖ సలహా.



**ముత్తుకూరు నవంబర్ 22 (మేజర్ న్యూస్)** రైతులు సాగునీరు పొదుపుగా వాడుకోవాలని ఈ నేపథ్యంలో స్వల్ప కాలిక పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ శాఖ రైతులకు సూచన చేసింది. బుధవారం ముసునూరు వారి పాలెం రైతు భరోసా కేంద్రంలో వరి నీటి యాజమాన్య పద్ధతులపై రైతులతో గ్రామసభ నిర్వహించడం జరిగినది. ఇందుకూరుపేట ఏడిఏ రాజకుమార్ స్థానిక ఏఓ జోత్స్న రాణి, రైతులు హాజరయ్యారు. నీరు సోమశిల జలాశయం నుంచి విడుదల చేయడం జరిగిందని రైతులందరూ నారుమడులు పోసుకోవాలని తెలియజేశారు నీటిని పొదుపుగా వాడుకోవాలని నారు పోసిన దగ్గర నుండి పంట పండేంతవరకు నీరు అందుబాటులో ఉండాలంటే రైతులందరూ నీటిని సక్రమంగా వినియోగించుకోవాలని తెలియచేసారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఇప్పటి వరకు నారు పోయని రైతులు ఉంటే త్వరగా నార్లు పోసుకొని స్వల్పకాలిక పంటలు ఎంచుకోవాలన్నారు. ముత్తుకూరు లో ఉన్న ఏపీజీబీ, యూనియన్ బ్యాంకులను సందర్శించి కౌలు రైతుల రుణాల గురించి తెలుసుకొని మిగతా కౌలు రైతులకు కూడా రుణాలు ఇప్పించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకమవుతున్న టిడిపి నాయకులు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నాయుడుపేట పట్టణం లోని 72 వ బూతు ఇంచార్జ్ గుజ్జలపూడి కమలాకర్ నాయుడు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నాడు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా 72వ బూతులోని ప్రజలతో మమేకమౌతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన విధివిధానాలను వివరిస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న రాధిక పాలన గురించి, రాష్ట్రాన్ని కాపాడుకొనుటకు రాబోయే ఎన్నికలలో తెలియజేసిన పార్టీ విజయం ఆవశ్యకతను గురించి వివరిస్తూ తమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి టిడిపి దార్ల రాజేంద్ర, పట్టణం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దువ్వూరు కోటి రెడ్డి, పట్టణ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బత్తల దినేష్, స్థానికులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో బుధవారం జిల్లా కలెక్టర్ హరినారాయణన్ జిల్లా, మండలస్థాయి అధికారులతో కలిసి జగనన్నకు చెబుదాం ( స్పందన) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వివిధ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సుమారు 130 అర్జీలు వచ్చాయన్నారు. ప్రధానంగా ఇంటి స్థలాలు, అసైన్ మెంట్ భూములు, పింఛన్లు, రేషన్ కా ర్డులు మంజూరు చేయాలని, సీతారామపురం-దుత్తలూరు మార్గంలో జాతీయ రహదారి నిర్మాణంలో భూములు, భవనాలు. ప్రహారీ గోడలు, స్మశానాలు కోల్పోయిన వారు పరిహారం తక్కువుగా వచ్చిదని, కొంతమంది పరిహారం అందలేదని అర్జీలు అందచేశారన్నారు. కొన్ని అర్జీలకు సంబంధించి సంబంధిత అధికారులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కార దిశగా చర్యలు చేపట్టామన్నారు.. జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు రాజుల తాజుద్దీన్ ఉదయగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి డయాలసిస్ కేంద్రాన్ని, మంజూరు చేయాలని.. ' ఉదయగిరి-నందవరం రోడ్డు నిర్మించాలని, ఉదయగిరి పట్టణంలో శాశ్విత తాగునీటి సమస్య పరిష్కారానికి సోమశిల జలాలు మంజూరు చేయాలన్నారు. జిల్లా సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ ఉదయగిరి కేంద్రంగా మెట్ట మండలాలను కలుపుతూ జిల్లా చేయాలని వినతిపత్రం అందజేశారు. సీపీఎం నాయకులు కాకు వెంకటయ్య బండగానిపల్లి ఎంపీటీసీ విజయమ్మలు ఉదయగిరి -బండగానిపల్లి మాట్ రోడ్డు పూర్తి చేయాలని, కొత్త ఎస్టీలకు కాలనీలు నిర్మించాలని వినతిపత్రం అందజేశారు. అలాగే పలువురు సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే అధికారి హనుమాన్ ప్రసాద్ హౌసింగ్, డ్వామా పిడీలు నాగరాజు, వెంకట్రావు, నుడా వి సి బాపిరెడ్డి, డిటిటీసీ చందర్. అత్యకూరు ఆర్టీవో మధులత వ్యవసాయ మత్స్యశాఖ పశుసంవర్ధ శాఖ జేడీలు సత్యవాణి ఎం నాగేశ్వరరావు మహేశ్వరుడు డీఈవో గంగాభవాని డీఎంహెచ్వో పెంచలయ్య డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్ జిల్లా రిజిస్టర్ బాలాంజనేయులు డిటి ఫజిః ఎంపీడీవో ఈశ్వరమ్మ పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

# మాచవరం పేదలకు శాశ్వత పట్టాలు ఇచ్చేవరకు పోరాటం.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**మాచవరం ఎస్సీ ఎస్టీ బీసీలకు భూములు దక్కనివ్వకుండా చేస్తే ఊరుకోమని, శాశ్వత పట్టాలు ఇచ్చేవరకు పోరాటం నిర్వహిస్తామని సిపిఎం నాయుడుపేట మండల శాఖ హెచ్చరించింది. తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో బుధవారం నాడు నిర్వహించిన సమావేశంలో ఓజిలి మండలం మాచవరం గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన పేదలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న కమ్యూనిస్టు పార్టీ నేతలు మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ఇచ్చిన పట్టాలు ద్వారా సంక్రమించిన హక్కులతో సాగు చేసుకుంటున్న పేదలను ప్రస్తుత ప్రభుత్వంలో భయపెట్టి వారిని సాగుచేసుకునీకుండా అడ్డుపడుతున్నారని, గతంలో హక్కులు పొందిన పేదలకు శాశ్వత పట్టాలు ఇచ్చేవరకు జరిపే పోరాటంలో తమ పార్టీ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓజిలి మండలం మాచవరం గ్రామంలో దళితులకు గత ప్రభుత్వం సర్వేనెంబర్ 207లొ సాగు పట్టాలు ఇచ్చారని, ఆ భూములు సాగు చేసుకుంటున్న దళితులను సాగు చేసుకోకూడదని ప్రభుత్వ అధికారులు ఆటంకం కలిగిస్తున్నారని వారికి సిపిఎం



పార్టీ అండగా ఉంటుందని శాశ్వత పట్టాలు ఇచ్చేవరకు పోరాటాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ముకుంద, వడ్డేపల్లి చెంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పద్మావతి, మహిళా సంఘం నాయకులు చంద్రకళ, రజక సంఘం నాయకులు పుట్టయ్య, మరియు మాచవరం గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం.

### కొడవలూరు దామోదర్ రెడ్డి

**వాకాడు- మేజర్ న్యూస్** రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమమే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యమనీ ఆ దిశగా పాలన సాగుతుందని వాకాడు సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మండల పరిధిలోని మొనపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం ఉద్దేశించి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ ,రాష్ట్ర అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తూ, అవినీతి రహిత పాలన అందిస్తున్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అయితే, పేదలు మరింత అభివృద్ధి చెందుతారు అన్నారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని సంక్షేమ కార్యక్రమాలను జగన్మోహన్ రెడ్డి చేపడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు గూర్చి సుదీర్ఘంగా వివరించారు. వాకాడు మండలంలో తీర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదుర మల్లి జనార్ధన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన సీఎంలు పేదలను



విస్మరించారన్నారు. రాబోవు రోజుల్లో ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ శేఖర్ రెడ్డి,వాకాడు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వాకాడ మండలం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దువ్వూరు అజిత్ రెడ్డి,జడ్పిటిసి సభ్యులు రౌతు రామకృష్ణ, బోధనపు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు

### పెంచల స్వామి ని దర్శించుకొన్న బాల బ్రహ్మానంద సరస్వతి

**రాపూరు మేజర్ న్యూస్:-**మండలం పరిధిలో నే పెంచలకోన క్షేత్రం నందు స్వయంభుగా వెలసియున్న శ్రీ పెనుశీల లక్ష్మీ నరసింహ స్వామి వారి దర్శనార్థం పరమ పూజ్య శ్రీ బాల బ్రహ్మానంద సరస్వతి వారు విచ్చేయగా వారినీ ఆలయ అర్చకులు,వేద పండితులు మరియు సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి స్వామీ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామీ వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన తదుపరి ఉ 10.00 లకు ప్రవచనా కార్యక్రమాలు జయప్రధముగా జరిగినది మరియు అదేవిధంగా తేదీ 24వ తేది శుక్ర వారం ఉదయం శ్రీవారు నందనవనంలో అష్టోత్తరం శత కలిసాభిషేకము సాలగ్రామ



దాత్రి పూజలు కార్తీక వనభోజనములు.సా బంగారు గరుడ సేవ,ఆస్థానము జరుగును కావున భక్తులందరూ విచ్చేసి స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించవలసినదిగా సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి కె.జనార్ధన రెడ్డి తెలియజేసినారు.

# శ్రీసిటీని సందర్శించిన ఏపీఎస్ఆర్టీసీ ఎండీ






**తడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) వైస్ చైర్మన్ %ం% మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ ద్వారకా తిరుమలరావు బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక నగరం ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు.సమీపంలోని పట్టణాలు, గ్రామాలను కలిపే ప్రజా రవాణా సదుపాయం లేకపోవడం వల్ల ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చర్చల సందర్భంగా డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆర్టీసీ ఎండీకి వివరించారు. సత్యవేడు-శ్రీసిటీ, సూళ్లూరుపేట-శ్రీసిటీ, శ్రీకాళహస్తి-శ్రీసిటీ, తడ-శ్రీసిటీల మధ్య ఆర్టీసీ బస్సు సర్వీసులను అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని, పారిశ్రామిక హబ్‌లోని ప్రధాన ప్రాంతాలను కలుపుతూ జనరల్ షిఫ్ట్ వేళలకు అనుగుణంగా సర్వీసులు ఉండేలా చూడాలని సూచించారు. ఎక్కువ మంది ప్రయాణికులకు అత్యంత అనుకూలమైన మార్గాలు, వేళలను వివరించే వినతిపత్రాన్ని అందచేశారు. దీనిపై ఏపీఎస్ఆర్టీసీ ఎండీ స్పందిస్తూ, పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.చర్చల అనంతరం ఆయన శ్రీసిటీ పరిసరాలను సందర్శించారు. ఈ సందర్శనలో ఆర్టీసీ ఎండీతో పాటు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెఎస్ బ్రహ్మానంద రెడ్డి, తిరుపతి రీజినల్, డివిజనల్ మేనేజర్లు, శ్రీ కాళహస్తి, సూళ్లూరుపేట, సత్యవేడు డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

# బడుగుల సంక్షేమం, అభివృద్ధే జగనన్న ధ్యేయం

**విద్య,సంక్షేమంతో పేదల ఉజ్వల భవిత్తే వైకాపా లక్ష్యం.**

**మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి:వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఎస్కె అబ్దుల్ రెహమాన్.**

**కోగిలిలో వైఏపీనీడ్స్ జగన్ కార్యక్రమం.**




**చిట్టమూరు మేజర్ న్యూస్**బడుగుల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా విద్య,ఆరోగ్యం, సంక్షేమ పథకాలతో పేదల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యంగా ఇచ్చిన హామీలను అమలు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళుతూ, బాధ్యతాయుతంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపనిచేస్తున్నారని పలువురు కొనియాడారు.బుధవారం చిట్టమూరు మండలం కోగిలిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పార్టీ మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్.కె అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలను అక్కున చేర్చుకుని వారి అభ్యున్నతికి చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు.బడుగు, బలహీన వర్గాలను ఓటుబ్యాంకు రాజకీయాలకు పరిమితం చేసిన చంద్రబాబు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బడుగు,బలహీన వర్గాలను విస్మరించారని విమర్శించారు.సామాజిక సాధికారతే ధ్యేయంగా అన్ని వర్గాలకు న్యాయం చేసి, రాజకీయ నిర్ణయాత్మక శక్తిగా బడుగులకు అవకాశం కల్పించి,రెండేళ్ల కోవిడ్ సంక్షోభాన్ని అధిగమించి, ఆర్థికంగా,ఆరోగ్యంగా భద్రతను,నమ్మకాన్ని కల్పించి మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు.నాడు%--% నేడుతో విద్యారంగంలో,సురక్ష ద్వారా వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి 96 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తూ,అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి పార్టీలకతీతంగా జగనన్న అమ్మ ఒడి,వసతి దీవెన,విద్యాదీవెన,వైఎస్సార్ రైతు భరోసా,సున్నావడ్డీ,ఉచిత పంటల బీమా,ఫించన్ కానుక, చేయూత,ఆసరా,నేతన్న నేస్తం, జగనన్న చేదోడు,కళ్యాణమస్తు, షాదీతోఫా,జగనన్న తోడు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదేనని వివరించారు. అంతకుముందు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళులర్పించి,పార్టీ జెండాను ఆవిష్కరించి,గడప గడపకు వెళ్లి,ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు.2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లూరు సర్పంచ్ సుమతి రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కె మస్తాన్ సాహెబ్,సచివాలయ కన్వీనర్ ఖాదర్ వల్లీ, ఈవోపీఆర్డి మనోహర్ గౌడ్, స్థానికులు, అధికారులు పలువురు పాల్గొన్నారు.

# పాతపాటి శంకర్ రెడ్డిని పరామర్శించిన ఎంపీ ఆదాల



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 23వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ కు చెందిన క్లస్టర్-2 అధ్యక్షులు పాతపాటి పుల్లారెడ్డి తండ్రి పాతపాటి శంకర్ రెడ్డిని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డిగారుపరామర్శించారు. ఇటీవల పాతపాటి శంకర్ రెడ్డి ప్రమాదానికి గురై కాలు ఫ్యాక్చర్ అయినది. విషయం తెలుసుకున్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారు పాతపాటి శంకర్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. అదేవిధంగా శంకర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారి వెంట విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, సీహెచ్ హరిబాబు యాదవ్, వేలూరు శివ సునీల్ రెడ్డి, జీవీ ప్రసాద్, నెల్లూరు పవన్ కుమార్ రెడ్డి, పాలకీర్తి రవికుమార్, వేలూరు శ్రీధర్ రెడ్డి, సీహెచ్ సూరిబాబు, కొండేటి నరసింహారావు, వేమిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, ఓ మురళి రెడ్డి, వేలూరు శంకర్ రెడ్డి ఉన్నారు.

## నిముషాల వ్యవధిలో కాపాడిన పోలీసులు.



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** అర్ధరాత్రి వేళ ఆత్మహత్య చేసుకుంటానని ఇంటి నుండి వెళ్లిన వ్యక్తిని నిముషాల వ్యవధిలో నెల్లూరు పోలీసులు కాపాడారు.దిక్కుతోచని స్థితిలో తల్లిదండ్రులు 112 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయగా, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కంట్రోల్ రూమ్ సిబ్బంది వెంటనే రాత్రి ఎన్. అర్. ఓ విధులలో ఉన్న ట్రాఫిక్ డి ఎస్పీ, సౌత్ ట్రాఫిక్ సిఐ కి సమాచారం అందించారు.సత్వరమే యన్ .ఆర్. ఓ నైట్ బీట్ సిబ్బందిని, టోల్ ప్లాజాలను, హైవే మొబైల్స్ సిబ్బందిని అప్రమత్తం చేసి, పరస్పర సహకారం, సమన్వయంతో సాంకేతికత ఆధారంగా యువకుని ఆచూకీ నగర శివారులోని ఒక కాలేజ్ పరిసరాలలో కనుగొన్నారు.వెంటనే సౌత్ ట్రాఫిక్ సిఐ వెళ్లి, యువకుని తీసుకొని వచ్చి, వారి తల్లిదండ్రులను పిలిచి, ఇరువురుకి కౌన్సిలింగ్ నిర్వహించి క్షేమంగా అప్పగించడమైనది వెనువెంటనే అప్రమత్తమై యువకుని ఆచూకీ కనుగొని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన ట్రాఫిక్ డిఎస్పీ, సౌత్ ట్రాఫిక్ సిఐ వేమారెడ్డి ని, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించినారు.తన కుమారుని ప్రాణాలను కాపాడి, క్షేమంగా చెంతకు చేర్చడంతో ఆనందభాష్పాలతో తల్లిదండ్రులు ,జిల్లా ఎస్పీ కి, ట్రాఫిక్ డిఎస్పీ, సౌత్ ట్రాఫిక్ సిఐ , సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

**రాష్ట్ర అభివృద్ధికి జగనన్న పాలన అవసరం.**

**వైసీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి.**

**ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి.**




**నాయుడుపేట (మేజర్ న్యూస్):**ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి సాధ్యం అవుతుందని నాయుడుపేట మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి లు స్పష్టం చేశారు. బుధవారం నాయుడుపేట మండలంలోని పూడేరు సచివాలయ వద్ద జరిగిన వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక లబ్ధిని చేకూర్చుతున్న విషయాన్ని వారు ప్రస్తావించారు.ఇందులో భాగం గానే అమ్మ ఒడి,చేయూత,ఆసరా,విద్యా దీవెన,వసతి దీవెన,రైతు భరోసా తదితర పథకాలు అమలు జరుగుతున్నట్టు వారు గుర్తు చేశారు. దళారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా సంక్షేమ పథకాల సొమ్మును జమ చేస్తున్న విషయాన్ని వారు గుర్తు చేశారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఆదరించి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. తొలుత వారు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సచివాలయం వద్ద వైసిపి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పూడేరు సర్పంచ్ శాంతమ్మ, అరవ పెరిమెడి సర్పంచ్ రెడ్డం శంకరయ్య,మాజీ సర్పంచులు రత్నమ్మ,భూపయ్య,వైసీపీ నాయకులు చెంగారెడ్డి,రమేష్ రెడ్డి,రమణారెడ్డి,కార్యదర్శి సాయితదితరులు పాల్గొన్నారు.